# బ్లాక్ స్పాట్‌ను గుర్తించి నేరాలను నియంత్రించాలి

లోక్‌అదాలత్‌లో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డాక్టర్ సీహెచ్ బీఆర్ఆర్ వరప్రసాద్

కామారెడ్డి, మార్చి 8 : బ్లాక్ స్పాట్‌ను గుర్తించి నేరాలు జరగకుండా నియంత్రించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డాక్టర్ సీహెచ్.వీఆర్ఆర్ వరప్రసాద్ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు భవనంలో జాతీయ లోక్ అదాలత్‌ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కడైతే నేరాలు జరుగుతాయో వాటిని బ్లాక్ స్పాట్‌గా గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు జాతీయ లోక్ అదాలత్‌లో ఈ నెల 1 నుంచి 7వ తేదీ వరకు 1,014 కేసుల్లో అవార్డులు జారీ అయ్యాయని తెలిపారు. కామారెడ్డి జిల్లా కోర్టులో ఏడు లోక్ అదాలత్ బెంచీలను ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 2,065 కేసులు పరిష్కారమయ్యాయని వెల్లడించారు. ఇందులో సివిల్ కేసులు 38, క్రిమినల్ కేసులు 1,995, ప్రిలిటికేషన్ కేసులు 32, రికవరీ డబ్బులు రూ.2,20,72,123, అవార్డు జారీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్, సీనియర్ సివిల్ జడ్జి నాగరాణి, సివిల్ జడ్జి సుమలత, జూనియర్ న్యాయ అధికారులు సుధాకర్, దీక్ష, ఏఎస్పీ చైతన్యారెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు రాజగోపాల్‌గౌడ్, అశోక్, దామోదర్‌రెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు సిద్ధిరాములు, శంకర్ రెడ్డి, ప్రతాప్, వాసుదేవారెడ్డి, న్యాయవాదులు, జిల్లా కోర్టు సూపరింటెండెంట్ చంద్రసేన్ రెడ్డి, భుజంగరావు, సిబ్బంది సముల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

**బాన్సువాడ లోక్ అదాలత్‌లో 590 కేసుల పరిష్కారం**

బాన్సువాడ, మార్చి 8 : బాన్సువాడలోని కోర్డు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్‌ను న్యాయమూర్తి టీఎస్పీ భార్గవి ఆధ్వర్యంలో నిర్వహించారు. బాన్సువాడ, ఎల్లారెడ్డి, బిచ్కుంద కోర్టులకు సంబంధించిన సివిల్, క్రిమినల్, బ్యాంకు కేసులు, ఐటీతో కలిపి మొత్తం 590 కేసులు పరిష్కరించారు. సుమారు రూ.19,76,870 సెటిల్‌మెంట్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మూర్తి, న్యాయవాదులు రమాకాంతారావు, భూషణ్‌రెడ్డి, ఖలీల్, మోహన్ రెడ్డి, హమీద్, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ లోక్ అదాలత్‌లో..

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

బాన్సువాడలో కార్మికులను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జడ్జికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న న్యాయవాదులు

దోమకొండలో ఎస్సై స్రవంతిని సన్మానిస్తున్న సిబ్బంది

నమస్తే తెలంగాణ యంత్రాంగం, మార్చి 8: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పలువురు వక్తలు సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పలు మండలాల్లో మహిళా ఉద్యోగులు, ఉపాధ్యాయినులు, ఇతర రంగాల్లో రాణించిన వారిని సన్మానించారు. బాన్సువాడ మండలంలోని వివిధ గ్రామాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొగులాన్‌పల్లి తండాలో ఎంపీవో సత్యనారాయణ అధ్యక్షతన మహిళలతో కలిసి ప్రత్యేక గ్రామ సభను ఏర్పాటు చేశారు. బోర్లం, హన్మాజీపేట్, కోనాపూర్, దేశాయిపేట్, తాడ్కోల్ తదితర గ్రామాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. మహిళా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. మహిళలకు శాలువా కప్పి సన్మానించారు. మహిళల అభ్యున్నతికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పథకాలు అమలు చేశారని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మన్నె అనిల్, మమ్మయి లక్ష్మణ్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ స్వచ్ఛ మహిళలకు శాలువాతో సన్మానించారు. పట్టణ పోలీస్‌స్టేషన్‌లో మహిళా కానిస్టేబుళ్లను పోలీస్ సీఐ అశోక్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. బాన్సువాడ మున్సిఫ్ కోర్టు కార్యాలయంలో న్యాయమూర్తి భార్గవికి శాలువా అందజేసి, న్యాయవాదులు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, మోచి గణేశ్, సాయిబాబా, కృష్ణ, సాయిలు, గౌస్, మౌలా, బాన్సువాడ కోర్డు బార్ అసోసియేషన్ సభ్యులు రమాకాంత్ రావు, భూషణ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ఖలీల్, హైమద్, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు. దోమకొండలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై స్రవంతికి పోలీస్ సిబ్బందితో పాటు స్థానిక నాయకులు, ప్రభుత్వ దవాఖానలో మహిళా డాక్టర్లు, సిబ్బందిని స్థానిక నాయకులు సన్మానం చేశారు. బీబీపేటలో ఆయా గ్రామాల్లో మహిళా సిబ్బందికి సన్మానం చేశారు. దేవునిపల్లి పీఎస్‌లో పనిచేస్తున్న మహిళా సిబ్బంది శిరీష, భార్గవి, స్నేహప్రియ, రాజేశ్వరి, మాధురి, చంద్రకళను సన్మానించారు. కామారెడ్డి రూరల్ సీఐ రామన్, దేవునిపల్లి ఎస్సై రాజు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని సెవెన్ హార్ట్స్ ఆర్గనైజేషన్ ఎన్జీవో ఆధ్వర్యంలో మండలంలోని చిన్నమల్లారెడ్డి గ్రామంలో మండల కమిటీ కో ఆర్డినేటర్ పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో మహిళా వలంటీర్లు మౌనిక, సమీన, నవనీత, పూజ, పూజితను శాలువా కప్పి ప్రశంసాపత్రాలతో అభినందించారు.

బాన్సువాడలోని శ్రీజ్ఞానసరస్వతీ ఫంక్షన్ హాల్‌లో ధర్మజాగరణ, విపంచి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సివిల్ జడ్జి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో విపంచి సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకురాలు గిరిజా గాయత్రి, బాన్సువాడ బస్ డిపో మేనేజర్ సరితాదేవి, స్థానిక మహిళా డాక్టర్లు సాయిలీల, స్వాతి, ప్రభుత్వ నర్సింగ్ సూపరింటెండెంట్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడ ఆర్టీసీ బస్ డిపోలో డిపో మేనేజర్ సరితాదేవి, సంస్థలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులను సన్మానించారు. భిక్కనూరు పోలీస్ స్టేషన్‌లో సీఐ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలో ఉన్న మహిళా ఉద్యోగినులను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు, సర్కిల్ పరిధిలోని మహిళా పోలీసులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని పోలీస్‌స్టేషన్ మహిళా కానిస్టేబుళ్లను సీఐ రవీందర్‌నాయక్, ఎస్సై బొజ్జ మహేశ్ సన్మానించారు. మోడల్ కళాశాల వసతిగృహంలో విద్యార్థినులు వార్డెన్ సుజాత, కుక్, అసిస్టెంట్ కుక్‌ను సన్మానించారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఉద్యోగాలు చేస్తూ ప్రజాసేవ చేస్తున్న పలువురు మహిళలను సన్మానించారు. తాడ్వాయి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వెంకటేశ్వర్లు మహిళా సిబ్బందికి శాలువా కప్పి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలను సన్మానించారు. లింగంపేట మండలం పోల్కంపేటలో పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు, అంగన్‌వాడీ టీచర్‌ను సన్మానించారు. గాంధారిలోని పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లను ఎస్సై ఆంజనేయులు శాలువా కప్పి సన్మాంచారు. మద్నూర్‌లోని పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుళ్లు ప్రియాంక, నవ్య, సుజాతను ఎస్సై విజయ్‌కొండ సన్మానించారు. ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఆర్ట్ ఉపాధ్యాయుడు బాల్‌కిషన్ కూరగాయలతో మహిళా చిత్రాన్ని నిర్మించారు. పెద్దకొడప్‌గల్‌లోని ప్రభుత్వ దవాఖానలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దవాఖాన సీనియర్ స్టాఫ్ నర్సు సునీత, ఆయా బాలమణిని సన్మానించారు. బిచ్కుందలోని గ్రామ పంచాయతీ ఆవరణంలో అంగన్‌వాడీ టీచర్లను శాలువాతో సన్మానించారు.

బోర్లంలో మహిళలను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దేవునిపల్లి పీఎస్ మహిళా సిబ్బందికి సన్మానం..

భిక్కనూరు పోలీస్‌స్టేషన్‌లో..

బాన్సువాడలోని ఆర్టీసీ బస్ డిపోలో..

ఎల్లారెడ్డి మోడల్ కళాశాలలో..

పెద్దకొడప్‌గల్‌లో..

ఎల్లారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో

గాంధారిలో..

బిచ్కుందలో..

మద్నూర్ పోలీస్ స్టేషన్‌లో..

పోల్కంపేట గ్రామంలో..

తాడ్వాయిలో..

కూరగాయలతో వేసిన మహిళా చిత్రం

ముస్నూరు కాపు

# అధ్యక్షుల ఎన్నిక

మహిళా అధ్యక్షురాలు అనూయను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

బిచ్కుంద, మార్చి 8 : మండల కేంద్రంలో ముస్నూరు కాపు మహిళా, రైతు, యువజన విభాగాలను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహిళా మండల అధ్యక్షురాలిగా వాజీద్‌నగర్ గ్రామానికి చెందిన తోట అనూయ, మండల యూత్ అధ్యక్షుడిగా గోపన్‌పల్లి గ్రామానికి చెందిన శెట్టిపల్లి విష్ణు, మండల రైతు అధ్యక్షుడిగా ధర్పల్లి అశోక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధర్పల్లి సంతోష్, టౌన్ అధ్యక్షుడు సాయిని అశోక్, గౌరవ అధ్యక్షుడు నాల్చర్ రాజు, నాగ్‌నాథ్, సోపాన్, గడ్డం అరవింద్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

సిరికొండ, మార్చి 8 : మండలంలోని న్యావనందికి గ్రామంలో దరాజుల నర్సుకు చెందిన ఇల్లు శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైంది. రిఫ్రిజిరేటర్ వద్ద సార్ట్‌సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం సంభవించిందని ఆర్ఐ గంగారాజం తెలిపారు. ఇంటిని పరిశీలించి పంచనామా నిర్వహించామని తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్
WANTED
★AVR ఇన్‌స్టెంట్ గులాబ్ జామున్ మిక్స్, మరియు సేమియా పాయసం మిక్స్ (2+1) డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు స్త్రీ & పు. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Ph: 9618154354.
NT-329867
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# ప్రమాదకరంగా మర్రి చెట్టు కొమ్మలు

కామారెడ్డి-ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై కూలిన మర్రి చెట్టు కొమ్మ (ఫైల్)

లింగంపేట, మార్చి 8: మండల పరిధిలోని కామారెడ్డి-ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై మర్రి చెట్టు కొమ్మలు ప్రమాదకరంగా మారాయి. రహదారిపై మెంగారం గ్రామం నుంచి గాంధీనగర్ గ్రామం వరకు వందల సంఖ్యలో మర్రి చెట్లు ఉన్నాయి. వాటి కొమ్మలు కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. ఇటీవల కామారెడ్డి-ఎల్లారెడ్డి రహదారిపై భారీ వాహనాల రవాణా పెరిగిపోవడంతో కొమ్మలు విరిగి పడుతున్నాయి. భారీ వాహనాల తాకిడికి కొమ్మలు విరిగి వేలాడుతున్నాయి. రెండు రోజుల క్రితం మెంగారం గ్రామ శివారులో లింగంపేట సహకార సంఘ వైస్ చైర్మన్ మాకం రాములు వ్యవసాయ క్షేత్రం వద్ద మర్రి చెట్టు కొమ్మ విరిగి మెంగారం గ్రామానికి చెందిన అన్నం సాయిలుపై పడడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. కొన్నేండ్ల క్రితం మర్రి చెట్టు కొమ్మ విరిగి పడడంతో సురాయిపల్లి గ్రామానికి చెందిన ఒకరు తీవ్ర గాయాల పాలై చికిత్స పొందుతూ మృతి చెందాడు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి వేలాడుతున్న కొమ్మలను తొలగింపజేయాలని వాహన చోదకులు కోరుతున్నారు.

# బిచ్కుందలో కేంద్ర బలగాల కవాతు

బిచ్కుందలో కవాతు నిర్వహిస్తున్న ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్

బిచ్కుంద, మార్చి 8 : మండల కేంద్రంలో కేంద్రబలగాలతో శనివారం కవాతు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుంచి మొదలైన కవాతు అంబేద్కర్ కూడలి, బస్టాండ్ మీదుగా ప్రధాన వీధుల గుండా కమ్మరి గుడి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా సీఐ జగడం నరేశ్ మాట్లాడుతూ శాంతి పరిరక్షణలో భాగంగా ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించామన్నారు. అత్యవసర, విపత్కర పరిస్థితుల్లో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ అండగా ఉండి సేవలు అందిస్తుందని తెలిపారు. అనంతరం సీఐ కార్యాలయంలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీస్ సిబ్బందిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జుక్కల్ ఎస్సై భువనేశ్వర్, పెద్ద కొడప్‌గల్ ఎస్సై మహేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి



కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ డైరెక్టర్ శివానంద్‌కు స్వాగతం పలుకుతున్న ఈఎంఆర్ఎస్ సిబ్బంది

గాంధారి, మార్చి 8: మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ డైరెక్టర్ బి. శివానంద్, ఓఎస్‌డీ రామారావుతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనకు పాఠశాల విద్యార్థులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన పాఠశాలలోని పరిసరాలతోపాటు తరగతి, హాస్టల్ గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధారి ఈఎంఆర్ పాఠశాలలో విద్యార్థుల కోసం, ఎక్కడా లేని విధంగా అన్ని రకాల వసతులు ఉన్నాయన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత కొలువుల్లో స్థిరపడాలని సూచించారు. రాష్ట్రంలోని 23 ఈఎంఆర్ పాఠశాలలు ఉండగా, అందులో గాంధారి ఈఎంఆర్ఎస్ పాఠశాల బాగున్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట క్రీడల అధికారి వీర్యానాయక్, ప్రిన్సిపాల్ సురేశ్ చంద్రసిర్వీ, వైస్ ప్రిన్సిపాల్ సవిత పాల్గొన్నారు.

# వరి పంట పరిశీలన

ఎల్లారెడ్డి రూరల్, మార్చి 8: మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో శనివారం వ్యవసాయ విస్తీర్ణాధికారి రాజాగౌడ్ వరి పంట క్షేత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిపంటలో కాండం తొలిచే పురుగు, పాము పొడ తెగులు గుర్తించామన్నారు. దానికి ఏయే రసాయనాలు వాడాలో వివరించారు. ఏఈవో తో పాటు రైతులు లక్ష్మణ్, పంతులు మహేందర్, కంచుమల్లె మహేందర్, సాయిలు పాల్గొన్నారు.

వెంకటాపూర్ గ్రామంలో వరిపంట క్షేత్రాన్ని పరిశీలిస్తున్న ఏఈవో రాజాగౌడ్

# చెక్కుల పంపిణీ

నాగిరెడ్డిపేట, మార్చి 8: మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలో కల్యాణ లక్ష్మి చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్ శనివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 26 కుటుంబాలకు కల్యాణ లక్ష్మి చెక్కులు, 11 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరైనట్లు చెప్పారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.కోటీ 60 లక్షలు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరాంగౌడ్, గ్రామ మాజీ సర్పంచి దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

ధర్మారెడ్డిలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న మండల అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్

అక్రమంగా ఇసుక తరలిస్తే

# చట్టరీత్యా చర్యలు

ఇసుక ట్రాక్టర్ సీజ్ చేసిన అధికారులు

రామారెడ్డి, మార్చి 8 : మండలంలోని రెడ్డిపేట్, ఇసన్నపల్లి, మద్దికుంట గ్రామాల్లో అటవీ అధికారులు శుక్రవారం రాత్రి అక్రమంగా అడవి నుంచి ట్రాక్టర్లలో తరలిస్తున్న ఇసుకను పట్టుకున్నారు. రామారెడ్డి సెక్షన్ ఆఫీసర్ జయశ్రీ కథనం ప్రకారం.. పెట్రోలింగ్ చేస్తున్న రామారెడ్డి బీట్, రెడ్డిపేట్ సెక్షన్ అధికారులు రాత్రి రెండు ట్రాక్టర్లు, తెల్లవారు జామున రెండు ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసి మాచారెడ్డి ఫారెస్టు రేంజ్ ఆఫీస్ కు తలించారు. ఈ సందర్భంగా మాచారెడ్డి రేంజ్ ఆఫీసర్ దివ్య మట్లాడుతూ ప్రభుత్వ స్థలాల నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు భూపతి, పద్మ, శేఖర్, మోహన్, బేస్ క్యాంపు సిబ్బంది పవన్, సంతోష్ పాల్గొన్నారు.

# మండలంలో గ్రామసభలు

పోతాయిపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న ఎంపీడీవో

లింగంపేట, మార్చి 8: మండలంలోని పోతాయిపలి, కోమట్‌పల్లి, పోల్కంపేట, కన్నాపూర్ గ్రామాల్లో శనివారం గ్రామసభలు నిర్వహించినట్లు ఎంపీడీవో నరేశ్ తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలతో ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహించామన్నారు. గ్రామసభల్లో లింగ సమానత్వం, చట్టాలు, హక్కులు తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. గ్రామ సభల్లో మహిళలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు సబ్సిడీపై పనిముట్లు ఇవ్వాలి

ఎల్లారెడ్డి రూరల్, మార్చి 8: కార్మికులకు కావల్సిన పనిముట్లను రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై అందజేయాలని భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని సాతెల్లి గ్రామంలో శనివారం వారు సంఘ సభ్యత్వాన్ని చేపట్టారు. నిజమైన కార్మికులు ప్రతి ఒక్కరూ సంఘంలో సభ్యత్వం తీసుకొని, లేబర్ కార్డు పొందాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సాయిబాబు, రాజు, మహేశ్, చిరంజీవి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



సాతెల్లిలో భవన నిర్మాణ రంగ కార్మికులతో సభ్యత్వం చేయిస్తున్న సంఘ సభ్యులు